భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

17, అక్టోబర్ 2025, శుక్రవారం

భారత్ సమాచార్

# తపాలశాఖ ద్వారా ఓటరు గుర్తింపు కార్డులు: సీఈవో



భారత్ సమాచార్.నెట్, మెదక్: తపాలా శాఖ ద్వారా నూతనంగా నమోదైన ప్రతి ఓటరుకు గుర్తింపు కార్డులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఓటర్లకు కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని తెలిపారు. ముఖ్యంగా, 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి, వారి వయసు ఆధారాలను సమర్పించాలని సూచించారు. ఫారం 6, 7, 8 దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు అందించాలని సీఈవో స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని కథనాలు

చలో హైదరాబాద్ వెళ్తున్న వివోఏ లను ముందస్తు అరెస్టు

© 2025 Bharath Samachar